## 14లోపు ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తిచేయాలి
### డీఎల్‌పీలో రాజీవ్‌కుమార్

ఆన్‌లైన్ పక్రియను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో

అశ్వారావుపేట టౌన్, జనవరి 9: దరఖాస్తుల ఆన్ లైన్ ప్రక్రియను ఈ నెల 14లోపు పూర్తిచేయాలని అధికారులకు డీఎల్‌పీవో రాజీవ్‌కుమార్ సూచించారు. మంగళవారం స్థానిక తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో జరుగుతున్న దరఖాస్తుల ఆన్‌లైన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఎంపీడీవో జి శ్రీనివాసరావు, ఎంపీవో సీతారామరాజు, ఈవో గజవెల్లి హరికృష్ణ ఉన్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

అన్నపురెడ్డిపల్లి, జనవరి 9: పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని సీడీపీవో నిర్మలాజ్యోతి అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి రిజిష్టర్లను పరిశీలించారు. అంగన్‌వాడీ టీచర్లకు సూచనలు చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణ, టీచర్లు పాల్గొన్నారు.

## ఓటరు ముసాయిదా విడుదల

అశ్వారావుపేట టౌన్, జనవరి 9: నూతన ఓటరు ముసాయిదాను స్థానిక పోలింగ్ బూత్‌లలో అధికారులు మంగళవారం ఆవిష్కరించారు. కొత్త ఓటు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఓటు హక్కు కల్పించి, తప్పొప్పులు సరిచూసుకునేందుకు పోలింగ్ బూత్‌లలో ఓటరు ముసాయిదా ఉపకరిస్తుందని డీటీ సుచిత్ర పేర్కొన్నారు.

## 'మధ్య తరగతి పూజారులపై చిన్నచూపు తగదు'

పాల్వంచ, జనవరి 9: రాష్ట్రంలో మధ్య తరగతి పూజారులను చిన్నచూపు చూడడం తగదని జగదాంబ, మేడారం, భద్రకాళి (జేఎంబీ) పూజారుల సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తాము లేనిదే దేవాలయాలు లేవని అన్నారు. అన్ని విషయాల్లో వెనకబడిన ప్రభుత్వం ఇకనైనా గుర్తించి, ఆదరించి గుర్తింపు పత్రాలు ఇవ్వాలని కోరారు. మున్సిపాలిటీలోని కరకవాగు గ్రామంలోని శ్రీజగదాంబ దేవి ఆలయంలో మంగళవారం జరిగిన జేఎంబీ పూజారుల సంఘం ఐదో వార్షిక సమావేశంలో వారు మాట్లాడారు. రాములు, శివకుమార్, పద్మ, ఈశ్వరమ్మ, లక్ష్మి, కళావతి, సునీత, కవిత, పోషయమ్మ, పాపమ్మ పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలం ఆక్రమణలపై ఆర్డీవో విచారణ

విచారణ చేపడుతున్న ఆర్డీవో శిరీష

చుంచుపల్లి, జనవరి 9: ప్రశాంతినగర్ పంచాయతీ గరిమళ్లపాడులోని ప్రభుత్వ స్థలంలో ఆదివాసీలు కొద్ది కాలంగా ఇండ్లను ఏర్పాటు చేసుకొని ఉంటున్నారు. ఇవి ప్రభుత్వ స్థలం కావడంతో దీనిపై కలెక్టర్ ప్రియాంక ఆలా విచారణకు ఆర్డీవో శిరీషను ఆదేశించారు. మంగళవారం ఆర్డీవో శిరీష ఇండ్లు నిర్మించుకొని ఉన్న వారిని విచారణ చేపట్టారు.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు

పినపాక, జనవరి 9: మేడారం జాతరను పురస్కరించుకొని మండలంలోని ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్డులో రోడ్డు ప్రమాదాలు జరగకుండా మంగళవారం పినపాక సీఐ శివప్రసాద్ ప్రధాన రహదారికి ఇరువైపులా మార్కింగ్ చేశారు. ఎంపీవో వెంకటేశ్వరరావు, ఆర్ఐ బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## మద్యం తాగి విధులకు సింగరేణి ఉద్యోగి?
### అవునంటున్న ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది.. కాదంటున్న మైన్ అధికారులు

రామవరం, జనవరి 9: సింగరేణి ఉద్యోగి ఒకరు మద్యం తాగి విధులకు హాజరయ్యారన్న ఘటన చర్చనీయాంశమైంది. సదరు ఉద్యోగి మద్యం తాగి వచ్చి విధులు నిర్వహించాడని సింగరేణి సర్వీసెస్ అండ్ ప్రొటెక్షన్ కాప్స్ (ఎస్‌అండ్‌పీసీ) సిబ్బంది చెబుతుండగా.. అలాంటిదేమీ లేదని మైన్ అధికారులు కొట్టి పారేస్తున్నారు. ఆదివారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం.. సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 ఇంక్లైన్ పంప్‌హౌస్ వద్ద విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి ఒకరు ఆదివారం సెకండ్ షిఫ్టులో మద్యం మత్తులో ఉండి విధులకు హాజరయ్యాడు. ఈ విషయాన్ని ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది గుర్తించి మైన్ అధికారులకు తెలియజేశారు. వారు వెంటనే ప్రైవేటు అంబులెన్స్ డ్రైవర్‌ను పంపించి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్ష చేయించారు. అయితే ఆ ఉద్యోగి మద్యం తాగలేదని ఆ పరీక్షలో తేలింది. కాగా, ఈ విషయాన్ని యాక్టింగ్ జమ్మేదార్ సంబంధిత ఏరియా జీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. మైన్ సంక్షేమాధికారిని వివరణ కోరగా.. మద్యం తాగినట్లుగా బ్రీత్ ఎనలైజర్‌లో ఎలాంటి రికార్డులూ నమోదు కాలేదని చెప్పారు.

## అటవీ అధికారులపై ఇసుక మాఫియా దాడి

ఇల్లెందు రూరల్, జనవరి 9: అక్రమంగా ఇసుక తరలిస్తున్న మాఫియాను అడ్డుకున్న అధికారులపై దాడులు చేసిన ఘటన మండలంలో చోటుచేసుకున్నది. ఎఫ్‌డీవో వెంకన్న కథనం ప్రకారం.. లక్ష్మీదేవిపల్లికి చెందిన నునావత్ హతిరాం, మంగ్యా తండాకు చెందిన బానోత్ రమేశ్ బొమ్మనపల్లి నుంచి ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు సమాచారం అందడంతో కొమరారం రేంజర్ ఉదయ్‌కుమార్, వెంకన్న చెరో వైపు వెళ్లగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు కనిపించడంతో వెంబడించారు. రోళ్లపాడు సమీపంలో ట్రాక్టర్లను ఆపేందుకు ప్రయత్నించగా వారు రేంజర్ ఇన్నోవా కారును బలంగా ఢీకొట్టి వెళ్తుండడంతో దాడి చేసి పట్టుకొని ట్రాక్టర్లను సీజ్ చేశారు. ఈ దాడుల్లో డీఆర్‌డీవో సాల్మాన్‌రాజ్, రంగ్యా, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**CHANGE OF NAME**

I, **KOLLU GAURI** (OLD NAME) W/O. **KOLLU PRASADA RAO**, R/O. H NO 3-1-34/1, Seetharampuram Village, Kondapuram post, Khammam Rural Mandal, Khammam District, Telangana - 507170, Hereby changed my name as **KOLLU GOURI** (NEW NAME) W/O.KOLLU PRASADA RAO, HENCEFORTH, I SHALL BE CALLED AS **KOLLU GOURI** W/o. **KOLLU PRASADA RAO** for all purposes.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## ముమ్మరంగా ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్

సారపాక, జనవరి 9: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా జరిగిన గ్రామసభల్లో బూర్గంపహాడ్ మండలంలో 18,811 దరఖాస్తులు రాగా 4,736 దరఖాస్తులను ఆన్‌లైన్ చేశామని ఎంపీడీవో వివేక్‌రామ్ తెలిపారు. మంగళవారం ఆయన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించి మాట్లాడారు. మిగిలిన 14,077 దరఖాస్తులు ఆన్‌లైన్ చేయాల్సి ఉందని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈనెల 17వ తేదీ నాటికి ఆన్‌లైన్ పూర్తిచేయాల్సి ఉండగా ముందుగానే పూర్తిస్తామని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

# పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి
### డీఈవో వెంకటేశ్వరచారి

బూర్గంపహాడ్ : తరగతులను పరిశీలిస్తున్న డీఈవో

బూర్గంపహాడ్, జనవరి 9: ప్రతి పాఠశాలలో సమయం ప్రకారమే పదోవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని డీఈవో వెంకటేశ్వరచారి అన్నారు. మంగళవారం మండలంలోని మోరంపల్లిబంజర ఉన్నత పాఠశాలలో ఉదయం నిర్వహిస్తున్న టెన్త్ విద్యార్థుల ప్రత్యేక తరగతులను పరిశీలించారు. అనంతరం ముసలిమడుగు ఎంపీపీఎస్‌ను సందర్శించి పాఠశాల ఓ ఉపాధ్యాయుడు ఐదు నెలలుగా అనధికారికంగా గైర్హాజరవుతున్న విషయం తెలుసుకుని నోటీసులు ఇవ్వాలని ఎంఈవోకు సూచించారు.

కరకగూడెం, జనవరి 9: విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను బోధించాలని డీఈవో వెంకటేశ్వర్లుచారి ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం మండలంలోని కరకగూడెం, భట్టుపల్లి జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాలకు సంబంధించి షెడ్యూల్ ప్రకారం బోధన అందించాలన్నారు. సతీశ్‌కుమార్, సైదులు, మోహన్, మంజూల పాల్గొన్నారు.

పినపాక, జనవరి 9: స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ప్రతిభ, సామర్థ్యాలపై డీఈవో అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన పోతురెడ్డిపల్లి యూపీఎస్ పాఠశాలను సందర్శించి విద్యార్థులను పలు ప్రశ్న లు అడుగగా విద్యార్థుల నుంచి ఎటువంటి సమాధానాలు రాకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు 100 శాతం తరగతులకు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.

**స్పెషల్ క్లాసులు నిర్వహించాలి**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 9: టెన్త్ విద్యార్థులకు ఉదయం, సాయంత్రం వేళల్లో ఒక గంటసేపు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని డీఈవో వెంకటేశ్వరచారి సూచించారు. పాల్వంచ, బూర్గంపహాడ్, పినపాక, కరకగూడెం మండలాల్లోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కో ఆర్డినేటర్లు సతీశ్‌కుమార్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పూట గడవడమూ కష్టమవుతోంది..

'ఉచిత బస్సు ప్రయాణం'తో మా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి

ఆర్టీసీలో మహిళకు ఉచిత ప్రయాణాన్ని నిరసిస్తూ ఆటో కార్మికుల దీక్ష

నిరసన దీక్ష చేస్తున్న ఆటోడైవర్లు, వారి కుటుంబసభ్యులు

కొత్తగూడెం అర్బన్, జనవరి 9: కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం వల్ల తాము ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆటో కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మహిళలకు ఆ పథకాన్ని అమలు చేడయం వల్ల తమ కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని, కనీసం పూట గడవడం కూడా కష్టంగా ఉంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడాన్ని నిరసిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ ఆటోడైవర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం సూపర్‌బజార్ సెంటర్‌లో మంగళవారం ఒక రోజు దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కన్వీనర్ మర్రి కృష్ణ మాట్లాడుతూ.. ఉచిత బస్సు పథకాన్ని కొనసాగిస్తుండడంతో తమ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగించాలనుకుంటే అర్హులైన ఆటోడ్రైవర్లకు జీవన భృతి కింద నెలకు రూ.15 వేలు అందించాలని, ఆటో డ్రైవర్ల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి నెలా కిస్తీలు చెల్లించలేక, పిల్లల ఫీజులు కట్టలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ దీక్షలో సంఘం నాయకులు నరేశ్, రమేశ్, రాజ్‌కుమార్, మాటేటి వెంకట్, మాధవరావు, హుస్సేన్, అజీం పాల్గొన్నారు. బీఎస్పీ నేత ఎర్రా కామేశ్ సహ వివిధ పార్టీలు, సంఘాల నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.

# ఎమ్మెల్యే తెల్లంను కలిసిన అధికారులు, నాయకులు

ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును సత్కరించిన ఐసీడీఎస్ సీడీపీవో నవ్యశ్రీ, సూపర్‌వైజర్లు

భద్రాచలం, జనవరి 9 : నియోజకవర్గంలో ముస్లింల సమస్యలను పరిష్కరించాలని భద్రాద్రి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు యాకూబ్ పాషా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును కోరారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని విన్నవించారు. తొలుత ఎమ్మెల్యేను పట్టణంలోని ముస్లిం నాయకులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు షేక్ రబ్బానీ, సర్వర్ మియా, రియాజ్, సలావుద్దీన్, జాకీర్ హుస్సేన్, ఇబ్రహీం, సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీడీపీవో**

ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు ఐసీడీఎస్ సీడీపీఓ నవ్యశ్రీ, సూపర్ వైజర్లు మంగళవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్‌వాడీల్లో పిల్లలందరికి పౌష్టికాహారం అందించాలని, మెరుగైన విద్యను బోధించాలని సూచించారు. సూపర్‌వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే దంపతులకు సత్కారం**

భద్రాచలం, జనవరి 9 : భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ప్రవీణ దంపతులను స్థానిక సిద్ధార్థ హైస్కూల్ యాజమాన్యం, విద్యార్థులు మంగళవారం సత్కరించారు. స్కూల్ యాజమాన్యం వారు మాట్లాడుతూ డాక్టర్‌గా అనేక మంది రోగులకు వైద్య సేవలందిస్తూనే, నియోజకవర్గ ప్రజలకు కూడా సేవ చేయాలనే ఆశయంతో ఎమ్మెల్యేగా పోటీచేసి విజయం సాధించారని కొనియాడారు. కార్యక్రమంలో సిద్ధార్థ స్కూల్ అధినేత శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నాయకుడు నక్కా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలను ప్రోత్సహిస్తేనే భావితరాలకు ఉజ్వల భవిత
### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

ట్రోఫీ అందజేస్తున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

చుంచుపల్లి, జనవరి 9: క్రీడలను ప్రోత్సహిస్తేనే భావితరాల ఉజ్వల భవిత లభిస్తుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. క్రీడాకారులు కూడా ఈ క్రీడల ద్వారా తమలోని ప్రతిభను మరింత మెరుగుపర్చుకోవచ్చునని అన్నారు. పట్టణంలోని మేషన్ కాలనీ గ్రౌండ్‌లో మంగళవారం జరిగిన గెట్ టూ గెదర్ ఫ్రెండ్స్ క్రికెట్ మ్యాచ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాలాజీ రియల్ ఎస్టేట్స్ గ్రూప్స్, కవిత డెంటల్ క్లినిక్, సాయిప్రియ జ్యూయలర్స్, దువ్వా సింహాచలం జ్యూలర్స్ సౌజన్యంతో జరిగిన ఈ మ్యాచ్‌లో పుష్ప 11, యంగ్ స్టార్స్ 11, చంటి 11, ఏసీపీ 11, ఎస్సీఎల్ 11, ఆర్గనైజర్స్ 11 జట్లు ఆడాయి. ఆర్గనైజర్లు పుష్పరాజ్, దుష్యంత్, రాజేశ్ దేవర్ల, క్రీడాకారులు పాల్గొన్నారు.

**షాపింగ్ కాంప్లెక్స్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే, సీఎండీ**

కొత్తగూడెం అర్బన్, జనవరి 9: సింగరేణి ఆధ్వర్యంలో 60 ఏళ్ల క్రితం నిర్మించి అద్దెకు ఇచ్చిన షాపులను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సింగరేణి సీఎండీ ఎన్.బలరాంనాయక్ మంగళవారం రాత్రి పరిశీలించారు. ఈ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. షాపులు శిథిలావస్థకు చేరాయని అన్నారు. వాటిని కూల్చివేసి అదే స్థానంలో రెండంతస్తుల షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించాలని సీఎండీని కోరారు. సీఎండీ స్పందిస్తూ.. సమగ్ర ప్రణాళికతో వస్తే దీనిపై చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**సింగరేణి సీఎండీని కలిసిన ఎమ్మెల్యే**

భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 9 (నమస్తే తెలంగాణ): సింగరేణి సీఎండీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బలరామ్‌ను కొత్తగూడెం ఎమ్మెల్యే, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు కూనంనేని సాంబశివరావు శుక్రవారం కొత్తగూడెంలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వాసిరెడ్డి సీతారామయ్య, రాజ్‌కుమార్, వంగా వెంకట్, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సమావేశానికి తరలిన పార్టీ శ్రేణులు

సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ జూలూరుపాడు మండల నాయకులు

అశ్వారావుపేట, జనవరి 9: హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి మండల నాయకులు తరలివెళ్లారు. మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతోపాటు ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, నాయకులు డీకేఎం మహిపాల్, జేకేవీ రమణారావు, యూఎస్ ప్రకాశ్‌రావు, తాడేపల్లి రవి, కాసాని చంద్రమోహన్, సత్యవరపు సంపూర్ణ, మందపాటి రాజమోహన్‌రెడ్డి, జుజ్జూరి వెంకన్న బాబు, రాజశేఖర్ హాజరయ్యారు.

జూలూరుపాడు, జనవరి 9: హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన మంగళవారం జరిగిన ఖమ్మం పార్లమెంటరీ స్థాయి సమీక్ష సమావేశానికి బీఆర్ఎస్ మండల నాయకులు హాజరయ్యారు. మండలం నుంచి యల్లంకి సత్యనారాయణ, చావా వెంకటరామారావు, దొండపాటి శ్రీనివాసరావు, నిమ్మటూరి కనకయ్య, మాళోత్ నర్సింహారావు, నాగేశ్వరరావు వెళ్లారు.

## రామయ్యకు ఘనంగా నిత్య కల్యాణం

భద్రాచలం, జనవరి 9: భద్రాద్రి దివ్యక్షేత్రంలో మంగళవారం సీతారాములకు నిత్య కల్యాణం కనుల పండువగా జరిపారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, నిత్య హోమాలు భక్తితో నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొని వచ్చి శాస్త్రోక్తంగా నిత్య కల్యాణం జరిపి, కల్యాణంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## కులమతాలకు అతీతంగా ఉర్సు ఉత్సవాలు

ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు

టేకులపల్లి, జనవరి 9: కులమతాలకు అతీతంగా బేతంపూడి దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మంగళవారం మండలంలోని బేతంపూడి పరిధిలో బీహారి బాబా దర్గాలో నిర్వహిస్తున్న ఉత్సవాలు రెండో రోజుకు చేరుకున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు మండలాల నుంచి కులమతాలకు అతీతంగా భక్తులు పాల్గొని దర్గాని దర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. దర్గా కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. దర్గాను దీపాలతో సుందరంగా అలంకరించారు. కార్యక్రమానికి మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

ఇల్లెందు రూరల్, జనవరి 9: మహిళలు అన్నిరంగాల్ల ముందుండాలని సింగరేణి సేవా సమితి అధ్యక్షురా నిమ్మి ఆనంద్ అన్నారు. మంగళవారం 24 ఏరియాలోని సింగరేణి సేవా సమితి శిక్షణ కేంద్రంలో ముగింపు కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. ఉచిత శిక్షణ తరగతుల కోసం దరఖాస్తు చేసుకున్న 125మంది మహిళలకు శిక్షణ ఇస్తున్నామన్నారు. అధికారులు జీవీ మోహన్‌రావు, సాయి స్వరూప్, కే విజయ, సేవా సమితి సభ్యలు, శిక్షకులు పాల్గొన్నారు.

## ప్రమాదాలను నివారించండి

భద్రాచలం, జనవరి 9 : వాహనాలకు రేడియం స్టిక్కర్లను అతికించుకొని ప్రమాదాలను నివారించాలని ఏఎస్పీ పరితోశ్ పంకజ్ అన్నారు. స్థానిక బ్రిడ్జి సమీపంలో ట్రాక్టర్ల యజమానులకు, డ్రైవర్లకు రేడియం స్టిక్కర్ల వినియోగం, ఉపయోగాలు, ప్రమాదాల నివారణపై మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని సూచించారు. సీఐ నాగరాజ్‌రెడ్డి, ఎస్సై పీవీఎన్ రావు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు ఎంతో సహజం

పాల్వంచ, జనవరి 9: క్రీడల్లో గెలుపోటములు ఎంతో సహజమని కేటీపీఎస్ 5, 6 దశలు, 7వ దశ సీఈలు వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రావు అన్నారు. రాష్ట్రస్థాయి టీఎస్ జెన్కో అంతర్ ప్రాజెక్టుల ఫుట్‌బాల్, బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను పాల్వంచ కేటీపీఎస్ విద్యుత్ కళాభారతి మైదానంలో మంగళవారం వారు ప్రారంభించి మాట్లాడారు. టోర్నమెంట్‌ను రౌండ్ రాబిన్ పద్ధతిలో నిర్వహించనున్నారు. స్పోర్ట్స్ ఆఫీసర్ లోహిత్ ఆనంద్, జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, వీరస్వామి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుగురు జూదరుల అరెస్ట్.. రూ.33 వేల స్వాధీనం

పాల్వంచ రూరల్, జనవరి 9: పాల్వంచ మండలంలోని పేకాట స్థావరంపై జిల్లా టాస్‌ఫోర్స్ అధికారులు మంగళవారం రాత్రి దాడి చేశారు. మండలంలోని సూరారం నర్సమ్మతల్లి ఆలయం సమీపంలోని వాగు వద్ద కొందరు పేకాట ఆడుతున్నారన్న స్థానికుల ఫిర్యాదు మేరకు టాస్క్‌ఫోర్స్ అధికారులు అక్కడికి వెళ్లారు. ఆ సమయంలో అక్కడ పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.33,810 నగదు, మూడు ద్విచక్రవాహనాలు, ఏడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేశారు. పాల్వంచ రూరల్ ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అశ్వారావుపేటలో ముగ్గురు అరెస్ట్.. 5 బైకులు స్వాధీనం

అశ్వారావుపేట, జనవరి 9: పేకాట ఆడుతున్న జూదరులను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని నందిపాడు శివారులోని వ్యవసాయ పొలంలో మంగళవారం కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న సమాచారం అందుకున్న ఎస్సై శ్రీకాంత్ సిబ్బందితో దాడి చేశారు. దాడిలో ముగ్గురిని అదుపులోకి తీసుకుని 5 ద్విచక్ర వాహనాలు, రూ.17 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## సంక్షిప్తం

### యువకుడిపై దాడి : ఐదుగురిపై కేసు నమోదు

టేకులపల్లి, జనవరి 9: తూర్పుగూడెం గ్రామానికి చెందిన యువకుడిపై దాడి చేసిన ఘటనలో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గన్‌రెడ్డి రమణారెడ్డి తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని ప్రేగళ్లపాడు పంచాయతీ తూర్పుగూడెనికి చెందిన జాటోత్ నరేశ్‌పై సోమవారం మధ్యాహ్నం తడికలపూడి క్రాస్ రోడ్ వద్ద కోయగూడెం గ్రామానికి కత్తుల అనిల్, చీమల నరేశ్, లచ్చతండాకు చెందిన భూక్య సిద్దు, టేకులపల్లికి చెందిన గుగులోత్ శేఖర్, భూక్య నరేశ్ దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో జాటోత్ నరేశ్‌కు గాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన ఐదుగురు యువకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమణారెడ్డి తెలిపారు.

### దరఖాస్తుల ఆహ్వానం

పాల్వంచ, జనవరి 9: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ కోర్సుల్లో 2023-24 విద్యా సంవత్సరంలో చివరి విడత ప్రవేశాల కోసం ఈ నెల 11 వరకు అవకాశం ఉందని స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ ఏఐ కో ఆర్డినేటర్ భాస్కర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరింత సమాచారం కోసం 9866806532 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

### సింగరేణి సీఎండీని కలిసిన నాయకులు

రామవరం, జనవరి 9: సింగరేణి సీఎండీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బలరామ్‌ను ఐఎన్‌టీయూసీ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. బొకే అందించి శుభాకాంక్షలు చెప్పారు. సీఎండీని కలిసిన వారిలో నాయకులు త్యాగరాజ్, ఆల్బర్ట్ ఉన్నారు.

### విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

జూలూరుపాడు, జనవరి 9: మండలంలోని పాపకొల్లు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార